# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## సాంఘిక సంక్షేమ శాఖ

## ప్రకటన

JNTU కాకినాడ వారిచే నిర్వహించు NTR విద్యోన్నతి ప్రవేశ పరీక్షకు గాను SC, ST, BC, కాపు, బ్రాహ్మణ, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (కాపు మరియు బ్రాహ్మణ కులాల వారు కాకుండా) అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఎంపిక చేయబడిన అభ్యర్థులు దేశ స్థాయిలో నిర్దేశించిన 15 సంస్థలలో 9 నెలలపాటు UPSC వారు నిర్వహించు సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఉచితంగా శిక్షణ పొందే వెసులుబాటు ప్రభుత్వం కల్పించుచున్నది.

***అర్హతలు:***

**వయస్సు:** దరఖాస్తు చేసుకునే వారి వయస్సు 21 సంవత్సరాల పైబడి ఉండవలెను. కాపు, బ్రాహ్మణ, మైనారిటీ & (కాపు మరియు బ్రాహ్మణ కులాల వారు కాకుండా) అభ్యర్థుల వయస్సు 32 సంవత్సరాలు మించి యుండరాదు. BC అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలు మించి యుండరాదు. SC&ST అభ్యర్థుల వయస్సు 37 సంవత్సరాలు మించి యుండరాదు. VH/HH/OH అభ్యర్థుల వయస్సు 01-08-2018 నాటికి 42 సంవత్సరాలు మించి యుండరాదు.

**విద్యార్హత:** అభ్యర్థులు ఏదైన డిగ్రీలో ఉత్తీర్ణత పొంది యుండవలెను. డిగ్రీ ఆఖరి సంవత్సరం వారు కూడా దరఖాస్తు చేసుకొనే అవకాశము కలదు. కానీ వారు సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో డిగ్రీ ఉత్తీర్ణతా పత్రములను పొందుపరచవలెను. లేనిచో వారి అర్హత రద్దు చేయబడును. **ఆదాయ పరిమితి:** అభ్యర్థుల కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ. 6 లక్షలు మించరాదు. **రెండవసారి ఉచిత శిక్షణకు అవకాశం లేదు:** 2015-16 & 2016-17 సంవత్సరములలో ఉచితంగా శిక్షణ పొందిన వారికి ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకొనే అర్హత లేదు. అటువంటి అభ్యర్థులు అధికారుల దృష్టికి వచ్చినచో వారి అర్హత రద్దుచేసి తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

**మొత్తం సీట్లు:** 2017-18కి గాను సివిల్స్ శిక్షణకు ఈ క్రింది విధంగా సీట్లు కేటాయించడమైనది. 1) SC-700 2) ST-300 3) BC-1000 4) కాపు-750 5) మైనారిటీ-300 6) బ్రాహ్మణ-50 7) EBC (కాపు మరియు బ్రాహ్మణ కులాల వారు కాకుండా)-750. **సిలబస్:** సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ప్రకారం.

**ప్రవేశ పరీక్ష ఫీజు:** ఫీజు రుసుము చెల్లించవలసిన అవసరము లేదు. అనగా ఉచితం. **దరఖాస్తు చేయు విధానం:** దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు www.apcivilscoaching.ap.gov.in వెబ్‌సైట్‌నకు లాగిన్ అయి, ఆన్‌లైన్ ద్వారా వారి దరఖాస్తు పూర్తిచేసి ఆన్‌లైన్‌లో పంపవలెను.

**ముఖ్య తేదీలు:** ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించు తేది: 25-05-2017, దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరి తేది: 14-06-2017, హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవలసిన తేదీలు: 15-06-2017 నుండి 19-06-2017. **పరీక్ష తేది:** 20-06-2017.

**పరీక్ష సెంటర్లు:** అన్ని జిల్లాల్లోని హెడ్‌క్వార్టర్స్ నందు.

**నిర్దేశించిన సంస్థలు:** 1) ఆల్టర్నేటివ్ లెర్నింగ్ సిస్టమ్స్, ఢిల్లీ 2) శ్రీరాం IAS, ఢిల్లీ 3) ఎనలాగ్ IAS, హైదరాబాద్, గుంటూరు, బెంగళూరు 4) బ్రెయిన్ ట్రీ, హైదరాబాద్ 5) డా. లక్ష్మయ్య IAS స్టడీ సర్కిల్, హైదరాబాద్ 6) క్రిష్ణప్రదీప్ (21స్ట్ సెంచరీ), హైదరాబాద్, విశాఖపట్నం 7) ఎల్ఎ ఎక్సలెన్స్, హైదరాబాద్ 8) ఆర్.సి. రెడ్డి IAS స్టడీ సర్కిల్, హైదరాబాద్ 9) టాపర్స్ IAS అకాడమీ, హైదరాబాద్ 10) వర్సిటీ, హైదరాబాద్ 11) శంకర్ IAS అకాడమీ, చెన్నై 12) యూనివర్సల్ కోచింగ్ సెంటర్, బెంగళూరు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు వారి ఫీజులను ప్రభుత్వము చెల్లిస్తుంది మరియు ప్రతి నెలా అభ్యర్థికి స్టైఫండ్ ఇవ్వటం జరుగుతుంది. వివరాల కొరకు www.apcivilscoaching.ap.gov.in మరియు www.epass.cgg.gov.in & www.kapucorp.ap.gov.in లో చూడగలరు.

DIPR No. 128PP/CL/ADVT/1/1/2017-18 సం/- **సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ**

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
# సాంఘిక సంక్షేమ శాఖ

**2017-18 బ్యాచ్ కొరకు SC, ST, BC, కాపు, బ్రాహ్మణ, మైనార్టీ మరియు EBC (కాపు మరియు బ్రాహ్మణులు కాకుండా) కి చెందిన అభ్యర్థులకు ఏ.పి. సివిల్స్ కోచింగ్ నిమిత్తం 18-5-2017న జారీ చేయబడిన ప్రకటనకు సవరణ**

JNTU, కాకినాడచే NTR విద్యోన్నతి పథకం క్రింద నిర్వహించబడిన ఆన్‌లైన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు 20-5-2017న ప్రచురితమైన ప్రకటనకు పాక్షిక మార్పుగా , ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు 28-5-2017 నుండి ప్రారంభమౌతుంది మరియు దరఖాస్తు చేయదలచిన అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ పద్ధతిలో తమ దరఖాస్తులను దాఖలు చేయుటకు **www.civilscoaching.ap.gov.in** కు బదులుగా **www.apcivilscoaching.aponline.gov.in**కి లాగిన్ కాగలరు. పూర్తి ప్రకటన మరియు సమాచారం కొరకు చూడండి: **www.apcivilscoaching.aponline.gov.in, https://www.kapucorp.ap.gov.in, https://www.apepass.cgg.gov.in.**

సం/- సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ